జండు

బాలామృతం

బలహీనమైన బిడ్డలకు

పుష్టియును, బలమును ఆరోగ్యమునిచ్చును.

ధర బుడ్డి 1 కి రు 0-13-0

క్యాటలాగుకావలసినవారు ఈక్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

మదరాసురాజధాని ఏజంట్లు:—

దామోదర్ అండు కంపెనీ,

118 నైనప్పనాయకన్ వీధి, మదరాసు.

జండు స్వచ్ఛమైన మందులును ఆంధ్ర దేశములో జండు ఏజెంట్లవద్దనే కొనవలయును. ఇతర చోట్లలో కొనరాదు.

మీ వెండ్రుకలను కాపాడుటకు సాధనము

మీ వెండ్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది...చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది. వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు.

అపని చేస్తుంది...మరపురానిది...దాని అద్వితీయమైన సువాసన — పేరుకు తగినట్లు పని చేస్తుంది.

1 సీసా రు. 1. 3 సీసాలు రు. 2/13.

ఒట్టో డిల్ బహార్ (రిజిస్టర్డు)

అది మనోహరమైన ఆత్తరు - అసాధారణమైనది. ధానితో పోల్చదగినది యింకొకటి లేదు.

4 ఔ॥ సీసా రూ. 1/8/- డ్రాం సీసా రూ. 0-14-0

హోల్ యేజంట్లు:—

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,

బొంబాయి, 2. No. A

క్షమించండి—

అంతశ్శుచికి

ఆండ్రూస్

మీ శరీరాన్ని ఆరోగ్యంగా నుంచును.



గర్భనిరోధము

"రహత్" మూడు దినములు వాడిన జీవితమున్నంతకాలము గర్భోత్పత్తి బాధనుండి విముక్తులను చేయును. గ్యారంటీ పత్రముతో పాటు ఖరీదు 5-8-0. 10 పిల్లింగులు.

Dr. S. H. KHAN. 42, A. P. Church gate St Fort Bombay. Phone 21343

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

సౌఖ్యం

[కథ]

అలెగ్జాండర్ కుప్రిన్

[రుక్మిణీనాథ్ తర్జుమా]

ఓ జారుచక్రవర్తి తన దేశంలోని కవులనూ వేదాంతులనూ తన దగ్గరికి తీసుకురమ్మని ఉత్తరువుచేశాడు. వాళ్లను ఈవిధంగా ప్రశ్నించాడు.

"సౌఖ్యం ఎక్కడఉంది?"

"ఇక్కడ...అంటూ మొదటిమనిషి గాఢంగా జబాబిచ్చాడు" "దైవప్రసాదమైన తమ ముఖవర్చస్సును చూడగలగడంలోనూ, సదా అనుభవించడంలోనూ..."

జారు అలక్ష్యంగా "వీడికళ్లు ఊడపీకండి" అన్నాడు.

"తరువాత?"

తరువాతివాడు "సౌఖ్యం అంటే శక్తి. తాము సౌఖ్యంగా ఉన్నారు." అని గట్టిగా అన్నాడు. కాని జారు వెడనవ్వు నవ్వుతూ "అంతా సమానమే. నాపొట్లు అస్వస్థతగా వుంది. శక్తేమీ కుదర్చడంలేదు. వీడికి ముక్కు తెగ్గోయండి. స్కౌండ్రల్" అన్నాడు. "తరువాత?"

తరువాతమనిషి "సౌఖ్యం అంటే భాగ్యం" అన్నాడు సందేహిస్తూ. జార్ ఇలా జబాబు చెప్పాడు "నేను భాగ్యవంతుణ్ణే. అయినా, నేను ఇది అడుగుతున్నాను. నీతల కాయ ఎత్తుబంగారపు ఖడ్గీ నిన్ను తృప్తి పరుస్తుందా?"

"ఓ, జార్"

"నీకది వస్తుందిలే. మెడకు వీడి తలకాయబరువు బంగారపుఖడ్గీ కట్టి, వీణ్ణి సముద్రంలో పడెయ్యండి" అన్నాడు జారు, విసుగ్గాచేతులు చరిచాడు.

"నాలుగోమనిషి"

అంపేతలు కట్టుకున్నవాడు, జర్జంవచ్చినట్లున్న కళ్లూవాడూ, పాకుతూ వచ్చి, మూట తడబడుతూ "ప్రభూ! నేను కోరేది చాలా స్వల్పం. నాకు ఆకలిగా వుంది. నాకు తినవి తీర్చండి. నేను సుఖంగా వుంటాను. తమ పేరు ప్రపంచమంతా కీర్తిస్తాను.

జారు చీదరగా అన్నాడు: "వీడికి అన్నం పెట్టండి. తెగ తినితిని వీడు చచ్చిపోయేప్పుడు ఆసంగతి నాకు చెప్పండి"

మరి యిద్దరు వొచ్చారు. వొకడు మాంచి బలిష్ఠుడు. ఎర్రగా వున్నాడు. నురుగు వంగి ఉంది అభినయిస్తూ "సృష్టించడంలో సౌఖ్యం వుంది" అన్నాడు. మరి ఒకడు కవి, పాలి, చూట్టానికి వస్తాను"

యింకోడు "నాప్రతికోరికా వెంటవెంటనే తీరడంలో సౌఖ్యం వుంది! అన్నాడు.

జారు నేర్పుగా "మరిప్పుడు నీకేం కావాలీ?" అన్నాడు.

"నాకా?"

"అవును, నీకే"

'జార్...ఈప్రశ్న బొత్తిగా అనుకోనిది" "బతికుండగానే ఇతన్ని పూడ్చేశెయ్యండి. ఓ, యింకోబుద్ధిమంతుడుగూడా వున్నాడా? మంచిది, కొంచెం దగ్గిరిగా రా, బహుశా నీవు తెలుస్తుంది సౌఖ్యం ఎందులో వుందో?"

ఆబుద్ధిమంతుడు—నిజంగా బుద్ధిమంతుడు—జబాబిచ్చాడు.

"సౌఖ్యం మనుష్యుల ఊహాసౌందర్యంలో ఉంది!" అన్నాడు.

జారుకనుబొమ్మలు ముడిపడ్డై. చప్పట్లు చరిచాడు. "ఆఁ, మనుష్యుల ఊహా! మనుష్యుల ఊహా అంటే ఏమిటి?"

కాని, బుద్ధిమంతుడు— నిజమైన బుద్ధిమంతుడు గనక—జబాబివ్వనేలేదు. జాలిగా మందహాసం చేశాడు.

"చడీచప్పుడూలేని, వెలుతురురాని నేలమాళిగ చెరసాలలో పడెయ్యండి" అని జారు ఆజ్ఞాపించాడు. ఓ సంవత్సరం గడిచాక, చెవిటివాడూ, మూగవాడూ అయిన ఆఖైదీని జారుముందుకు తెచ్చారు. ఆతడు నిలబడీ నిలబడలేనట్టున్నాడు.

"నువ్విప్పుడుగూడా సౌఖ్యంగా వున్నావా?"

"నేను సౌఖ్యంగా వున్నాను. నేను ఖైదీగా వున్నప్పుడు, "నేనో భాగ్యవంతుణ్ణి, నేను జారును. నేనో ప్రేమికుణ్ణి. భోజనం- ఆకలి" ఊహాలు నాకు వీటన్నింటినీ ఇచ్చినవి."

"అయితే ఊహ అంటే ఏమిటి?" అన్నాడు జారు విరక్తిగా. జారు అన్నాడు: "జ్ఞాపకం వుంచుకో. ఇంకో అయిదు నిముషాల్లో నిన్ను ఉరిదీయించి నీమొహాన ఉమ్మివేస్తామని జ్ఞాపకం వుంచుకో. నీఊహ నిన్ను ఓదార్చుతుందా? నీవు ఇంతగా భూమిమీద విరచిమేమ్మే ఊహాలు ఎక్కడుంటై?"

బుద్ధిమంతుడు—అతడు నిజమైన బుద్ధిమంతుడు—స్థిమితంగా జబాబిచ్చాడు.

"వెర్రివాడా! ఊహ అమర్త్యం!"

కథలూ - గాథలూ

(2 వ పేజీ తరువాయి)

ఈ చెన్నపట్టణానికి కుంఫినీవారు పట్టా పొందడంలో వారి తరపున వెంకటాద్రి నాయకునితోను, శ్రీరంగ రాయలతోను రాయబారం జరిపి పనిచేసిన నెల్లూరుజిల్లా ఆర్మీగానుకాపురస్థుడైన బేరీ తిమ్మన్న గారు కుంఫినీవారికి ప్రధాన దేశీయవర్తకుడుగా వుండేవాడు. ఆయనతరువాత ఈ గౌరవంపొందిన శేషాద్రి నాయకుడు కాశీ వీరన్న వగైరాలు కూడా తెలుగువారే. చెన్నపట్నంలో గొప్పవర్తకులుగా నుండిన కుడి యెడమ కులాల నాయకులంతా తెలుగువారే. వారిలో కాళాస్త్రీసెట్టి, కలవాయి సెట్టి, కోనేరి సెట్టి మొదలైనవారున్నారు. సరప్ప, గంగారామయ్య, బాలిసెట్టి, భద్రయ్య, సుంకు రామిసెట్టి మొదలైన గొప్ప వర్తకులపేళ్లిప్పటికీ చెన్నపట్నంలో అనేక వీధులకున్నాయి. ఆలాగే దుబాషులుగాను, ఉద్యోగులుగాను పేరుపొందిన బ్రాహ్మణులలో రాయసం పాపయ్య, వ్యాసం పాపయ్య, అవధానం పాపయ్య మొదలైన తెలుగువారున్నారు. ఇలాగ చెన్నపట్నం స్థాపించబడినప్పటినుండీ ఆవూరు కాపురస్థులున్న వివిధకులములవారి కుటుంబాలు అక్కడ వుంటూవుండేవి. చెన్నపట్టణ చరిత్ర చదివితే యీ సంగతి తెలుస్తుంది.

* చాలాకాలంవరకూ ఇంగ్లీషువారు తెలుగువారిని జెంటూ లనీ, అరవవారిని మలబారు లనీ అనేవారు. 1816 లో మద్రాసు సెంట్‌జార్జికోటలోని దొరల కాలేజిబోర్డువారు ప్రకటించిన ఏ. డీ. కాంబెల్‌గారి తెలుగు వ్యాకరణంలో జెంటూ అనేది పర్యాయపదంగా వాడబడింది. 1761-69 వరకు ఎస్. పి. సి. కే. ప్రెస్ మానేజరుగా వున్న ఫ్రెడ్రిక్ షియస్‌గారు రచించిన ఇంగ్లీషు అరవనిఘంటువులో మలబారు అరవానికి పర్యాయపదంగా వాడబడింది. జెంటూ అనేమాట మొదట పోర్చుగీసువారు వాడినట్లు సి. పి. బ్రౌనుగారు తమ నిఘంటువులో వ్రాశారు.

ఏనుగుల వీరాస్వామయ్యగారి కాలంలో కూడా అనగా 1780 మొదలు 1836 వరకూ చెన్నపట్నంలో ఎక్కడ చూచినా తెలుగువారే ప్రబలంగా వుండేవారు. కచ్చేరీలలో గుమాస్తాలుగాను శిరస్తాదారులుగాను ఇంటర్‌ప్రిటర్లనే ట్రాన్సులేటర్లుగాను దుబాషులుగాను కార్యదర్శులుగాను పండితులుగాను వుండేవారు. 1815 మొదలు 1829 వరకు సదర్ అదాలత్ కోర్టులో ఇంటర్‌ప్రిటరుగా నుండిన వెన్నెలకంటి సుబ్బారావుగారు వ్రాసిన జీవితచరిత్రలో యీసంగతిని స్పష్టముగా ఊదాహరించారు. అనేకుల పేర్లుకూడా వ్రాశారు. ఆకాలంనాటి అల్మనాకులు, కుంఫినీరికార్డులు చూస్తేకూడా ఆకాలంనాటి ఆంధ్రప్రముఖుల పేర్లు తెలుస్తాయి. చెన్నపట్నంలో వర్తకంచేస్తూ లక్షాధికారులైనవారిలో తెలుగువారనేకు లుండేవారు. ఆకాలంలో ప్రతి నీలిమందువ్యాపారంచేసి లక్షాధికారులైన గాజుల సిద్దులసెట్టి కంపెనీయజమాని సిద్దులసెట్టిగారు గాజుల బలిజవంశజులైన ఆంధ్రులు. చెన్నపట్టణం శబ్దరత్నాకరంపీఠికలో వ్రాశారు. పశేషం

కొత్త ప్రచురణలు

తొలకరి

[కవి: పెమ్మరాజులక్ష్మీపతి. Editor & Publisher: A Nagagopala Rau, Governorpet, Bezwada]

వర్షాగమనానికీ, కర్షకునికీ తప్పనిసరి బాంధవ్యం. తెలుగురైతులు ఆకాశంవైపు తల ఎత్తి ఎదురుచూస్తూనే వ్యవసాయం చేస్తారు. పంటధాన్యాలు ఇంటికి వచ్చేవరకూ చెమటోడ్చి కృషిచెయ్యవలసిందే. మేఘాలచీకటి క్రమ్ముకుని, వర్షానికి తడిముద్ద, ఉరుములకూ మెరుపులకూ దద్దరిల్లే తెలుగుగడ్డ, ఋతువు వెనుకబట్టినతరువాత ప్రొత్తివలుసులో ఎలా పులకరించి కర్షకునికి మహదానందాన్ని ఇస్తుందో చక్కని రసమయమైన శూర్పుతో విపులీకరించారు.

కర్షకుని జీవనాన్ని వర్ణిస్తూ

"ఇది మహావిప్లవంబు మహేంద్రజాలమిది జగన్నాటకంబున కెల్ల నాంది..."

అని ఋతువ్యవస్థను రూపించినప్పుడు పాఠకునికి తప్పకుండా ప్రత్యక్షజీవితం స్ఫురిస్తుంది.

"ఆర్యజనలోకహృదయవిహాయసమున నూతనయుగోదయారుణజ్యోతి వెలుగ"

వీరి కవిత్వము దైనందినజీవితంనుండి పూర్తిగా రంగరు ఎత్తి వెళిపోలేదని తెలుస్తుంది.

ఏకవిత్వమైనా అంతే. సాంప్రదాయం పురాతనమై, వస్తువు ప్రస్తుతానిదైనప్పుడు అపస్వరం పలక్కతప్పదు. వీరు ఛాయామాత్రంగా కర్షకుని దుర్భరచరిత్రను స్ఫురింపచెయ్యడం కావ్యానికి నిండుతనం ఇచ్చింది. వీరి వర్ణనలలో పదప్రయోగం చూస్తే అవ్యక్తంగా pointillsm అనుసరించారేమో అనిపిస్తుంది.

'అనిశెట్టి'

శబరి

[కర్తలు: శ్రీ శ్రీనివాససోదరులు శతావధానులు, ఖరీదు ఎనిమిదణాలు, ఏలూరులోని వేంకట్రామ్ పవర్ ప్రెస్‌కు రాస్తే కాపీలు దొరుకుతవి]

అదేపనిగా భక్తిసాధనచేస్తూ తరించినదిగా 'శబరి' కథ లోకప్రసిద్ధం. "సాదరం శబరీదత్తఫలమూలాభిలాషినే—" మొదలయినవి భారతావనిలో నిరంతరం మారుమ్రోగేవే. ఆకథనే యీసోదరులు చిన్నకావ్యముగా రచించినారు. శ్రీ సోదరుల వాణి ఒకరీతిని ఏనాడో కైవసము చేసుకున్నది. తేటగా ఆలోచించి వ్రాయుకొలది మందిలో నీసోదరులకు మంచి పేరుఉన్నది. ఈకావ్యంలో శిల్పంకంటె ఆవేశం ఎక్కువగా కన్పడినమాట నిజమేగాని, ఆ ఆవేశము కావ్యశోభకేయైనది. దీనిని శ్రీరాజా రాఘవరాజు రంగరాజుగారు కృతినందినారు. పఠనీయగ్రంథముగా పెట్టతగిన గ్రంథమది.

జ. రు.

సవరలు

(2-వ పేజీ తరువాయి)

పురుషుని చంపిందానికంటే స్త్రీని చంపటం అతిహేయమైనదిగా ఎంచుతారు. స్త్రీ సంతతిని వృద్ధిచేయడానికి పనికివస్తుంది గనుక అలాంటిస్త్రీని చంపరాదు. వ్యభిచారం జరిగినప్పుడు ఎప్పుడూ పురుషుణ్ణే దండిస్తారు. స్త్రీని ఏమీ అనరు.

1864 సంవత్సరంలో బ్రిటిషు అధికారులకూ, సవరముఠాలకూ పొత్తుసింగిబద్ద సంఘర్షణ జరిగింది. బ్రిటిషుపోలీసులు నిష్కారణంగా ఒక సవరనాయకుని అరెస్టుచేసినారు. వెంటనే సవరముఠా ఆ పోలీసు దళాన్ని ముట్టడించి సబ్ ఇన్‌స్పెక్టర్నీ నలుగురు పోలీసువార్నీ చంపి, తమ నాయకుడ్ని రక్షించుకుపోయారు. జీపూర్ సంస్థానాధీశుని సహాయంతో ఓ పాతికమందిని పట్టుకొని శిక్షించారు. అయిదుగుర్ని ఉరితీసినారు. తొమ్మండుగుర్నికి ద్వీపాంతర వాసశిక్ష విధించినారు. తిరిగి 1865 లో మళ్లా అల్లరులు జరిగాయి. కొండల్లో పోలీసుస్టేషన్‌ను ఏర్పాటుచేయడానికి, సిబ్బందిని పంపించింది ప్రభుత్వం. సవరలు దండెత్తి ఈ సిబ్బందిని తరిమివేసినారు. కొన్నాళ్లు సంఘర్షణలు జరిగాయి. చివరకు 1866 లో శాంతి ఏర్పడింది.

సవరల విషయమై స్వర్గీయ గిడుగు రామమూర్తిపంతులుగారు చాలా కృషి చేసినారు. వారికి భాష ఏర్పరచినారు. ఆ ముఠాలను ఎంతో సంస్కరించినారు.

ప్రాచ్యసారస్వత విజ్ఞానమహాసభ

ఈ మహాసభ యీనెల 28, 29 తేదీలలో గుంటూరు నగరమందలి శ్రీరామమోహన ఆయుర్వేద కళాశాలాభవనమున జరుగును. ఆంధ్రవిశ్వవిద్యాలయపురిజస్ట్రారు శ్రీ మహావాణుగోపాలస్వామి నాయుడుగారు సభను ప్రారంభించెదరు. ఆంధ్రవిశ్వవిద్యాలయపు ప్రాచ్యభాషాప్రధానాచార్యులగు శ్రీ సింగిలి లక్ష్మీకాంతకవిగారు అధ్యక్షతవహించెదరు. అని ఆహ్వానసంఘకార్యదర్శి, మూపాటి కొండమాచార్యులుగారు వ్రాస్తున్నారు.

కృతజ్ఞత

ఇటీవల నాధర్మపత్ని శారదాంబ ఆకస్మికముగా అస్తమించుటచే నాయెడల కారుణ్యముతో సానుభూతి చూపుచు, ధరింపరాని దారుణదుఃఖమున పాల్గొనుచు, వివిధస్థానములనుండి కవులును, పండితులును, దేశభక్తులును, అంతరంగమిత్రులును నాకు జాబులు వ్రాసినారు. స్థితప్రజ్ఞునురించి సభలందు పెద్దకబురులు చెప్పుట నాఅలవాటు. కాని స్థితప్రజ్ఞుడు నేనెంతమారమందుంటినో ఆత్మపరిశీలనమువలన ఈముహూర్తమునసే గుర్తించుచున్నాను. దురంతమై, మిగుల దుర్దాంతమైన నా ప్రస్తుతస్థితి నెరిగి నాకు దయతో సాంత్వన మొసగుచున్న సహృదయులందరికిని మరల మరల కృతజ్ఞతాపూర్వకముగ వందనము లర్పించుచున్నాను. ఆ మహనీయుల సంయుక్తప్రార్థనమువలన నాయిల్లాలి పవిత్రాత్మ అనంతశాంతి నందునని ఆశపడుచున్నాను.

జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి

ఇండియన్ విలేజ్ హెల్త్

రచన జె. యన్. నార్మిన్ నాకర్. ప్రకాశకులు: ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్, మద్రాస్. ఖరీదు రు. 1.

మన గ్రామాల్లో సాధారణంగా ఉండే జబ్బులనుగురించి, అంటుజాడ్యాలను గురించి మొదటి అయిదుప్రకరణాల్లోను వివరించారు. అంటురోగాలవ్యాప్తిని నిరోధించడానికీ, వివిధరోగాలనుంచి ప్రజల రక్షించడానికీ జనసామాన్యం ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడానికీ మార్గాలను కొన్నింటిని చూపినారు. చివరిభాగంలో గ్రామనిర్మాణం ఎలా వుండాల్సిందీ సచిత్రంగా తెలిపినారు. భారతీయుల ఆరోగ్యములో ఆసక్తి గలవా రందరూ పరిశీలింపతగ్గ గ్రంథం ఇది.

ఇన్‌ఫ్లెషన్ - ఇట్స్ కాజెస్ అండు క్యూర్

రచన జె. సి. కుమారప్పగారు. ప్రకాశకులు: అఖిలభారత గ్రామపరిశ్రమలసంఘం, మగన్‌వాడీ, వార్ధా. ఖరీదు అర్ధరూపాయి.

చెలామణిలోవున్న డబ్బు విపరీతంగా పెరగటంవల్ల ఏర్పడే విషమస్థితినిగురించీ, అలా డబ్బు ఎక్కువ గావటానికిగల కారణాలనుగురించీ, ఆ తరువాత ఈడబ్బు అతివృష్టినుండి ప్రజల రక్షించటానికిగల పద్ధతులను గురించీ శ్రీ కుమారప్పగారు సంక్షిప్తంగా, అయినా సమగ్రంగా ఈచిన్నపుస్తకంలో చర్చించారు. వస్తుమారకం ఒక్కటే శరణ్యం అనీ, ప్రస్తుతం భారతదేశంలోని ప్రభుత్వ ఆర్థికవిధానం చాలా లోపభూయిష్టంగా వుందనీ బుజువుచేస్తూ అనేకప్రధాన ఆర్థికసమస్యల నిందులో చర్చించినారు. అర్థశాస్త్రపరిచయం గలవారికే గాక మామూలుగా అందరికీ సుబోధకముగ నుండు పద్ధతిని శ్రీ కుమారప్పగారు రచించినారు. మన ఆర్థికసంక్షోభాన్ని అవగాహన చేసుకోవాలంటే తప్పక చదవితీరాలి.

మంచి శ్రద్ధ తీసుకుంటే

చాలకాలం మనును

1. వాటిని విడవటంతోటే దుమ్ముంతా శుభ్రంగా తుడిచి, రోజూ పాలిష్ చేయండి.

2. రెండు జతలను ఒక్కొక్కదానిని రోజువిడచి రోజు వాడండి. అట్లా వాడితే వరసగా ఒకేదానిని వాడిన దానికంటె ఎక్కువకాలం పనిచేయును.

3. నేడే బాగు చేయించవలసిన మరమ్మతులను రేపటివరకు ఆపకండి. మరమ్మతులు ప్రవీణులగు మా రిపెయిర్ డిపార్టుమెంటు వారిచే సకాలంలో చేయించండి.

బాటా

Bata

హిందూ దేశపు ఖ్యాతిగన్న పాదరక్షలు.



యింగ్లీషుడాక్టర్లు, ఆయుర్వేదవైద్యులు, యునానిహకీములచే వాడబడి దేశమంతట ఖ్యాతిగాంచిన మూలికా మలాము. ఏ చర్మవ్యాధి యైనను సరే తప్పక మాన్పును. జమున ప్రతిచోట అమ్మబడును. చెల పెద్దడబ్బి రు. 0-12-0. చిన్నడబ్బి 0-2-6

తయారుచేయువారు:- పిశె కెమికల్ వర్క్సు, గుంటకల్.

మద్రాసు యేజంట్లు:- మెసర్సు. ఎలైడ్ ట్రేడ్ యేజన్సీస్, త్యాగరాయనగర్.

రైటు ఆనరబుల్ మార్కిస్ ఆఫ్ జెట్‌లాండ్ ఎక్సు సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ యిండియా, బెంగాలు గవర్నరుగా నున్నప్పుడు యిట్లు ప్రశంసించిరి:—

"నేను 1920 సం॥ జులై 17-వ తేదీన శక్తి ఔషధాలయము సందర్శించితిని, వారు ఔషధాలను స్టోర్సులో భారీగా తయారు చేయడం చూచి చాలా ఆశ్చర్యపోతిని. మధురలాబు, పురాతన శాస్త్రక్రియల ననుసరించి ప్రశస్తమయిన ఔషధాలను తయారు చేయించుచున్నారు."

మృతసంజీవని సుర

పిత్తానికి, అన్నిరకాల లివర్ వ్యాధులకు, నరాలబలహీనత మొదలైన వ్యాధులకు దివ్యమైన ఆయుర్వేద బలవర్ధకౌషధము. గొప్ప జబ్బుచేసి కొంచెం కొంచెంగా కోలుకుంటున్నవారికి దివ్యంగా పని చేస్తుంది. పింటు రు. 2-8-0, క్వార్టు రు. 4-8-0. అది నీళ్లకువలె తెల్లగా నుండును.

అధ్యక్ష మధుర బాబూస్

శక్తిఔషధాలయ, ఢక్కా.

ఇండియా, బర్మాలలో అంతటా బ్రాంచీలు కలవు.

ప్రొప్రయిటర్లు:—మధుర మోహన్, లాల్ మోహన్, ఫణీంద్రమోహన్ ముఖోపాధ్యాయ, చక్రవర్తి.



"వానివలె నీవును పుష్టిగా యుండవలెనని నీవుకోరవా!"

ఆ పిల్లవాడు ఎప్పుడు చూచిన పుష్టారుగా వుంటాడు. వాని తల్లి యెప్పుడును పుష్టికరమైన ఆహారమును యిచ్చుచు వాడు బలముగా వుండునట్లు చూచు చుండును. వ్యయమైన శక్తి వెంటనే పొందునట్లు చేయని యెడల బాలునియొక్క బలము తగ్గిపోవునని ఆమెకు తెలియును — అట్టి వ్యర్థమైన శక్తిని విటమిన్లతో కూడిన ఆహారము మాత్రమే తిరిగియివ్వగలదు. ఈ విషయంలో విటమిన్లతో నిండిన డాల్డా చాల వుపయోగ పడును. ఆహారమునకు అధిక శక్తిన్ని, విటమిన్లను డాల్డా చేకూర్చును — తద్వారా బలము తప్పక ఎక్కువగును.

డాల్డా — దానిలోయున్న విటమిన్లతో శరీరములను దృఢపరచి వ్యర్థపర్చబడిన శక్తిని తిరిగి యిచ్చుచున్నది . . . విటమిన్లతో నిండిన డాల్డామంచి పోషణ నివ్వగల ఆహార పదార్థమై యున్నది. ఆహారము దీనితో తయారు చేసినయెడల, యిది ఆహారమునకు అధిక బలము నిచ్చుచున్నది. అనేకమైన వస్తువులలో వైటమిన్ లేనందునను, బలమునిచ్చు శక్తి లేక పోవుటచేతను, డాల్డాతో ఆహారము వండుట పిన్నలకు పెద్దలకు కూడా శ్రేయస్కరమైనది.

విటమిన్లతోనిండిన డాల్డా

శుద్ధవనస్పతి సంబంధమైనదని గ్యారంటీ చేయబడినది

సీలువేసిన డబ్బాలలో మాత్రమే అమ్మబడు చున్నది

THE HINDUSTAN VANSPATI MANUFACTURING CO., LTD., BOMBAY

HVM. 19-392 TL

Edited Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thamba Chetty Street, G. T. Madras